శ్రీ వేంకటరమణా శతకము

SL NO. 630

13591

శ్రీరస్తు.

శ్రీవేంకటేశాయనమః.

శ్రీవేంకటరమణశతకము.

ఇది

తాడిమళ్ల వేంకటకవిగారిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000.

శ్రీఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాల,

నిడదవోలు.

1913.

కాపీరైటు] [వెల రు 0-1-0

శ్రీరస్తు.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీవేంకటరమణసహాయం.

శ్రీ వేంకటరమణశతకము.

శ్రీకరశుభరత్నాకర
వాకారివిరించిమునిముఖపాదసరోజా
లోకేశజలధిమందిర
నీకరుణను బ్రోవుముగా వేంకటరమణా.

నీమాయఁ దెలియఁ దరమా
పామజచరణాంబురుహసనకాదులకున్
నేమానవాధముఁడ నిను
ఏమాఱక దలఁతు నెపుడు వేంకటరమణా.

కమలజభవసన్నుతపద
కమలంబులునమ్మినాఁడఁ గాంచనచేలా
కమలావరకమలేక్షణ
విమలంబుగ నేలుకరుణ వేంకటరమణా.

క. గర్వితహాతమునిసన్నుత
దర్వీకరశయనభక్తదాక్షిణ్యనిధీ
యుర్వీశపరమపురుషా
పేర్వెలయఁగ బ్రోవు కరుణ వేంకటరమణా.

క. పాతకిహారనీనామము
నాతరమా యెన్నుటకును నారదవరదా
ప్రీతిగ నిన్నుఁ దలంచెద
వీతాఘునిఁ జేయు కరుణ వేంకటరమణా.

క. దరచక్రాయుధధరనా
తరమా వర్ణింపనిన్ను దానవవైరీ
పరమాత్మ పతితపావన
వెరపెంపులనుంచిఁ బ్రోవు వేంకటరమణా.

క. పన్నగశయనజనార్దన
కన్నడసేయకను గావు కడునమ్మితినా
పన్నశరణ్యుఁడవైనా
విన్నపమాలించు కరుణ వేంకటరమణా.

క. రాకాసుధాకరానన
పాకారిప్రముఖవినుత మాత్మహారీ

శ్లో క్షార్ణ - బకనానల
నేకరుణను నన్నుఁ బ్రోవు వేంకటరమణా. 8

క. రారాము రారి శౌరి
ఘోరాసుర వారి నైరి గోవింద హరీ
నారాయణ పరిపాలక
నేరానన్నేలు కరుణ వేంకటరమణా. 9

క. వాసవనుత దామోదర
చేసితి పాపములు వాలకుతిలోపల నేఁ
బాసితి నఘములు నన్నీ
వే సాకక నన్నుఁ గొల్చి వేంకటరమణా. 10

క. అలమేల్మంగానాయక
కలకాలము బ్రోవవయ్య కాంచన చేలా
పలుమారు విమ్ముఁ దలఁచెద
బిలిచెద దురితాబ్ధి తరణ వేంకటరమణా. 11

క. సామజవరదా నేనీ
నామం చేసమ్మి నాను నా మదిలో నే
నీమంబు లెఱుఁగఁ గావున
వేమరు నను నేలు కరుణ వేంకటరమణా. 12

క. రవిచంద్రనయనమాధవ
శివనుత నీపాదకమలసేవారతుఁడన్
భవబంధనాశ శ్రీధర
వివరముగాఁ బ్రోవు కరుణ వేంకటరమణా. 13

క. పరమాత్మ నీదు నామము
నిరతము నామనమునందు నిల్పి భజింతున్
కరుణార్ద్రదృష్టిఁ జూడుము
వెరపు ల్విడఁ ద్రోసి కరుణ వేంకటరమణా. 14

క. పాండవపక్షయధోక్షజ
తాండవకేళీవినోద తామరసాక్షా
మాండవ్యవినుత మాధవ
వేంద్రఱంబుగ రిపులఁ జూడు వేంకటరమణా. 15

క. మెచ్చఁగఁ బాఠీనమవై
ముచ్చగు సోమకుని జంపి ముల్లోకములన్
నెచ్చఁగ నిగమముల జనకు
విచ్చలవిడి నిచ్చితీవు వేంకటరమణా. 16

క. అమరులు రాక్షసులందఱు
క్రమమున క్షీరాబ్ధిఁ దరువఁగాఁ గమఠమవై

శ్రమఁదీర్ప సురలకమృతము
విమలంబుగనియ్య లేదె వేంకటరమణా. 17

క. వరసూకరరూపంబున
దురితుం డగు కనకనయను దునుమాడితివో
పరమాత్మ ధరణినాయక
విరివిగ నమ్మేలు కరుణ వేంకటరమణా. 18

క. నరహరిరూపుఁడవై నీ
కరుణను ప్రహ్లాదుఁ గాచి కనకకశిపుఁ బె
న్నురమును చీరి వధింప వె
చిఁ బిరాన నుఁ గావు కరుణ వేంకటరమణా. 19

క. వామనరూపముఁ దాలిచి
ధీమంతుఁడగు బలినిఁ ద్రొక్కి త్రిజగంబులను
బ్రామువకిచ్చు త్రివిక్రమ
వేమరునను గావు కరుణ వేంకటరమణా. 20

క. పగనిరువదేనుమారులు
తెగన మొయిన్ రాజరాజిఁ దెగటార్చి భువిన్
జగతీసురులకొసంగిన
భృగురామా బ్రోవు కరుణ వేంకటరమణా. 21

క. ఇనకులమందుఁ జనించియు
మునివరుసవనమును గాచి మోదముతోడన్
జనకజఁ జేకొని పురికిని
వినతులు గైకొనుచు రావె వేంకటరమణా. 22

క. శ్రీరాముఁడవై ధరణీ
భారము వాపంగఁ దలఁచి భండనమున య
దారావణుఁ బరిమార్చిన
వీరా నీసాటియెవరు వేంకటరమణా. 23

క. బలరాముఁడవై ముసలము
హాలమును ధరియించి రిపుల నాహవమందున్
బొలియింపవె నీబలమున
విలసితశుభ్రాభ్రగాత్ర వేంకటరమణా. 24

క. బుద్ధుఁడవై ప్రౌఢస్త్రీ
బద్ధుఁడవై పరగిరిపులఁ బరిమార్చితివౌ
సిద్ధముగ నన్నుఁ గావుము
వృద్ధశ్రవవినుతచరణ వేంకటరమణా. 25

క. కలికివిగా కలితుఁడనీ
ఇలలోపల దుష్టజనుల నేపడఁగింపన్

దలఁపునవచ్చెదనటనీ
విలసద్భక్తులనుగావ వేంకటరమణా. 26

క. శరచరధరణీసూకరనర
హరివామనపరశురామహరివంశదివా
కరహలిబుద్ధకలికివా
విరిఁగొల్చెదఁబ్రోవుకరుణ వేంకటరమణా. 27

క. గోవిందనామకీర్తన
భావంబున నమ్మి చేతు బ్రహ్మాండంబుల్
గావింపఁ బెంపఁ ద్రుంపఁగ
వేవిధములఁ గర్తవీవె వేంకటరమణా. 28

క. తల్లియుఁ దండ్రియు దాతయు
ముల్లెలుభూములును దొల్లి మూలధనంబుల్
ఉల్లములో నీవే యని
వెల్లడిగా వేఁడినాను వేంకటరమణా. 29

క. కలనని నమ్మినవారికి
కలిగియెయున్నావుకాపుకలకాలంబీ
యిలలోన మష్టమునను
విలపింపఁగ వెలసినావు వేంకటరమణా. 30

క. నారాయణదామోదర
వారిధిగంభీరధీరవరగుణసాంద్రా
ఘోరాసురాళిభంజన
వీరానను గావుఁ గరుణ వేంకటరమణా. 31

క. ఎన్ని విధంబుల వేఁడినఁ
గన్నులకును గానరావు కరివరదా నే
నిన్నాశ్రయించి వినందుకు
విన్నపమాలించు కరుణ వేంకటరమణా. 32

క. శ్రీవత్సలాంఛనాంచిత
కావరసన్నేపును నీవు కరుణానిధివై
నీవరమును భక్తాళికి
వేవిధముల మేలుగలుగు వేంకటరమణా 33

క. భావజజనకా నిను నా
భావంబున నమ్మినాను బహుభంగులుగా
మావరప్రోవరనింతను
వేవిధములనిన్నుఁ గొల్తు వేంకటరమణా 34

క శ్రీవరభూవరకావర
భావుకములొసంగి మమ్ముఁ బాలించు హరీ

కేవలముగ నీభజనము
వేవిధములఁ జేతుసుగుణ వేంకటరమణా. 35

క. పావనముగు నీనామము
భావనఁ జేసినమనుజుఁడు భవబంధంబుల్
నావలనలోప మెంచక
వేవిధములనన్నుఁ నేలు వేంకటరమణా. 36

క. పాడెదనీగీతంబుల
నాడెదనీభజనయందు నానందముగాఁ
గూడెదనీదాసులతో
వీడకునామీఁదఁ గరుణ వేంకటరమణా. 37

క. నీరూపుఁజూపవేమిర
సారసదళనేత్రమిగులసంతోషముతో
నోరూరఁబిలుచుఁగానను
వేఁడుగ భావింపఁబోకు వేంకటరమణా. 38

క. సురవరవినుతయుపేంద్రా
పరిపరివిధములనునన్నుఁ బాలించెదిశ్రీ
హరినీవనినమ్మితిఁజుమి
విరసముగాఁ జూడఁబోకు వేంకటరమణా. 39

క. కరుణాకర నీనామము
నిరతముఁ బఠియింపు మంటి నిఖిలస్తుత్యా
వరదాభయ రమలచే
వెరపులనికఁ బారఁదోలు వేంకటరమణా. 40

క. కలవంటిదియని జన్మము
కలపని చూడంగ లేదు కాంచన చేలా
పలుమారు నిన్నె నమ్మితి
విలసద్గుణదాసతరణ వేంకటరమణా. 41

క. జలజాత నేత్ర నీపద
జలజంబులు నమ్మినాను జాలంబేలా
కలికాలజనులఁ గావఁగ
వెలసితివట పరమకరుణ వేంకటరమణా. 42

క. జీవనిధి వాసపదరా
జీవము లేనమ్మినాను చిత్తమునందున్
కావఁగవలెనన్నెప్పుడు
వేవరములు గోర లేదు వేంకటరమణా. 43

క. శకటాసురభంజనహరి
ప్రకటనగా నన్నుఁ బ్రోవు ప్రాభవమొప్ప

సుకరముగనిన్ను నమ్మితి
వికచారుణకమలచరణ వేంకటరమణా. 44

క. నరకాసురమర్దన సుర
వరకామితదాయినీకు వందనమయ్యా
చిరకాలమునిను వేఁడితి
విరజోపరిసదనబ్రోవు వేంకటరమణా. 45

క. కాళియమర్దనసురముని
పాళీహృదయాబ్జకేళిప్రణమితశూలీ
నాళీకనయనసిరులీ
వేలక్ష్మీహృదయరమణ వేంకటరమణా. 46

క. చక్రాయుధశంకరవిధి
శక్రాదనిలింపముఖ్యసన్నుతచరణా
వక్రతలేమించకనుతి
విక్రమునను గావుకరుణ వేంకటరమణా. 47

క. సకలాంతర్యాముఁడవై
ప్రకటితముగ లోకజాలపరిపాలుఁడవై
యకలంకమూర్తివై నను
వికలంబులులేకబ్రోవు వేంకటరమణా 48

క. దాసజనావనవేసీ
దాసులకును దాసుఁడనుచు దలఁచుచునెపుడున్
వాసవనుత సేవించితి
వేసటఁబెట్టకను బ్రోవు వేంకటరమణా. 49

క. ఆలస్య మేలలోకము
పాలనఁ జేయుటకు నీకు నిది యేగాదా
బాలుఁడను నన్నుఁ గావుము
వేలుపులకు వేల్పవీవు వేంకటరమణా. 50

క. ఘనసన్నిభ నీపదవ
నజయుగంబుల నమ్మినాఁడ వరగుణసాంద్రా
నినుసేవసేయుభక్తుల
కెనుకటిపాపములుబోవె వేంకటరమణా. 51

క. మందరధర దామోదర
నందయశోదాకుమార నారదవరదా
సుందరనీపదములు గో
విందా మదినమ్మినాను వేంకటరమణా. 52

క. శుకసన్మునివినుతయశో
దకుజగములుమోమునందు దయఁజూపితివౌ

సకలంకభక్తపాలన
వికచాంబుజపత్రనేత్ర వేంకటరమణా. 53

క. కందర్పజనకమాధవ
సుందరసుకుమారవీర సురపతిపాలా
చంద్రార్కనేత్రహరి గో
విందానను గావుకరుణ వేంకటరమణా. 54

క. భజియించెద నీనామము
భుజగాధిపశయనదివియుభువిలోపలనా
గజవరదవిగామ శ్రీహరి
విజయముబుగ నేలుకరుణ వేంకటరమణా. 55

క. మరేఘములలో సన్నుతమే
నుతిమునిమది౯బూనినాను మంగళమూర్తీ
గతకృతలోపము లెన్నక
వెతలనువిడ౯దీసికావు వేంకటరమణా. 56

క. కనకాంబరధర శ్రీధర
మనమునసమ్మకొని యుంటి మధుసూదనసన

జ్జన వినుతచంద్ర వదనా
వినయముగా నిన్నుఁ దలఁతు వేంకటరమణా. 57

క. అనుకొనిలోకమంతయుఁ
బూనికతో నేలునట్టిపురుషోత్తమనీ
పానితమగు నామంబులు
వీనులకును విందుగావె వేంకటరమణా. 58

క. ఘనవాహనసుత నామా
ఘనముగ ననుఁ బ్రోవు లీల ఘనఘనవర్ణా
యనయంబే కార్యములకు
వినఁగనఁగను నీవెదిక్కు వేంకటరమణా. 59

క. ఓకారుణ్యసుధాకర
పాకారిప్రముఖవినుత పాదసరోజా
శ్రీకామినీశసమ్మతి
భీకరదనుజేంద్రహరణ వేంకటరమణా. 60

క. సనకసనందన వందిత
యనయమునను గావు సద్గుణాంబుధివగుటన్

మనమునననమ్మిచు నుంటిని
వినతాసుతవాహనాంక వేంకటరమణా. 61

క. తల్లివిదండ్రివినీవే
చల్లనికృపఁజూడుమయ్య సఖుఁడవునీవే
తెల్లముగ నమ్మినాఁడను
పిల్లఁడననుఁ గావుకరుణ వేంకటరమణా. 62

క. నరహరికరుణాసాగర
హరవందితపాపహరణయంబుధిశయనా
హరిహరియని పలుమాఱును
విరివిగనిను వేఁడుచుంటి వేంకటరమణా. 63

క. పవనాశనారితురగా
పవనాత్మజదేవసుగుణభరణానిన్నున్
సువినయముగస్తుతియించిన
వివరణగావినవదేమి వేంకటరమణా. 64

క. వ్యాళాధిపశయనుఁడననుఁ
బాలించెడిదాతవనుచుఁబ్రణమిల్లితిరా

జాలము జేయఁగ నీకిది
వీలా నీలాభ్రగాత్ర వేంకటరమణా. 65

క. కమనీయకాంచనాంబర
కమలాప్తి సుక్రూరదనుజగర్వితదూరా
యమశేంద్రవంద్యపాదా
విమలాంబుజ పత్రనేత్ర వేంకటరమణా. 66

క. దీనదయాపరుఁడనుచును
మానక నీ నామ మెపుడు మానసమందున్
బూని జపించితి కరుణా
ధీనియమము లేమి యొసఁగ వేంకటరమణా. 67

క. వ్యాసాది వినుతరిపుహర
వాసిగ సేవించినాఁడ వైకుంఠహరీ
నా సాటివారిలోపల
వేసటలను బెట్టకయ్య వేంకటరమణా. 68

క. తొల్లిటిదాసులసాటిగ
నుల్లాసముతోడఁ గావు ముర్వీస్థలిలో

సల్లలితరామనామము
వెల్లడిగా భజనసేతు వేంకటరమణా. 69

క. కొండలరాయఁడ నేనీ
యండకుఁ జేరితిని గావుమాదరమున వే
దండనుతయుత్తరోదర
పిండంబును గావలేదె వేంకటరమణా. 70

క. చేతోమోదము మీరఁగఁ
జేతులఁ దాళంబుపట్టి చెలఁగుచు నోటన్
ఖ్యాతిగ నీకీర్తనములు
ప్రీతిగ నేఁబాడుచుందు వేంకటరమణా. 71

క. తనయకనీయుడుగులకును
గడిగడియను వందనములు గావింతునయా
కడువడి నన్నేలుము నీ
పెడచెవులను వినకు శరణు వేంకటరమణా. 72

క. అసమాస్త్రజనక యచ్యుత
అసమానసముగ్రతేజ యంబుధిశయనా

యసురాగ్రగజారి నృహరి
బిసరుహాదళనేత్ర ప్రోవు వేంకటరమణా. 73

క. దరహాసవదనసురుచిర
వరదాభయహస్తములకు వందనమయ్యా
కరివరదగరుడగమనా
విరజాధిపగమన రార వేంకటరమణా. 74

క. పరమదయానిధి వనుచును
పరిపరివిధములనునిన్ను భజియింపుచు నే
స్మరియింతు నెల్లకాలము
విరజోపరివాస ప్రోవు వేంకటరమణా. 75

క. తెలిసితి నీవేగతియని
దలఁచితి నీనామమెపుడు దయగుణసాంద్రా
పిలిచినను బలుకుమీధర
వెలసితివో మమ్ము నేల వేంకటరమణా. 76

క. పరమదయాకర శ్రీధర
నిరతము నీసేవఁ జేయు నిపుణులకు సదా

పరమానందంబా మెను
వెరవున నినుఁ గొలుతునయ్య వేంకటరమణా. 77

క. ఆయుర్బలధనవిద్యలు
శ్రేయంబును కీర్తినొసఁగి సేవక శుభ సం
ధాయకుఁడవగుచుఁ బ్రోవుము
వేయువిధంబులను కరుణవేంకటరమణా. 78

క. ఇభ రాజవరద కేశవ
శుభ దాయక యన్వితేయ సుందరమూర్తీ
యభ వార్చితాప్రమేయా
విభవంబులు మాకునొసఁగు వేంకటరమణా. 79

క. అఖిలమును నీవె యనుచును
నిఖిలాగమములనువిందు నీరదగాత్రా
మఖరక్ష మాధవా హరి
శిఖిపింఛాభరణకాపు వేంకటరమణా. 80

క. పాతకసంచయుఁడను ప్ర
ఖ్యాతిగ నీనామమును సెసఁగి కారుణ్యుఁడవై

ప్రీతిగనన్నేలుము ధర
పీతౌఘునిఁ జేసి కరుణ వేంకటరమణా. 81

క. ఆగమనిగమాగణ్యా
సాగరకన్యాహృదబ్జ సారంగవరా
భోగీశశయన శ్రీహరి
వేగమె నను బ్రోవుకరుణ వేంకటరమణా. 82

క. దీనజనావనుఁడనుచును
మానసమున నిన్నుఁదలఁచి మరివేఁడితిరా
యానననముఁ జూపవేమిర
వే నను రక్షింపుకరుణ వేంకటరమణా. 83

క. గాంగేయచేలకానర
ఆంగీరసశిష్య కాల యదుకులగోలా
గంగాజనక మహాత్మక
వెంగలినే మిముఁగ బ్రోవు వేంకటరమణా. 84

క. వనమాలీ నీనామము
నను దినమును నమ్మితలతునంబుజనయనా

అనుమానమేల బ్రోవుము
దీనతానుతగమన కరుణ వేంకటరమణా 85

క. అక్షరరూపజనార్దన
సాక్షాత్కారంబొసంగి సాకుము దేవా
రక్షకుఁడని సేవించితి
వీక్షింపుము నన్ను కరుణ వేంకటరమణా. 86

క. రాక్షసహరణాధోక్షజ
శిక్షింపుము దుష్టజనుల ;శీఘ్రముగా సా
పేక్షన్ రక్షింపుము నను
భిక్షావటువేషభరణ వేంకటరమణా. 87

క. ఉద్ధవవినుతా నాదగు
బద్ధత్వముబాపి భక్తిభావంబమ్మ
యిద్ధగను నిన్ను వేఁడితి
వృద్ధశ్రవవినుత బ్రోవు వేంకటరమణా. 88

క. అరమర లేకను నేనీ
చరణంబులునమ్మినాను చక్రసుపాణీ

పరిపరివిధముల బ్రోవఁగఁ
పెరుమాళ్ళవు నీవెగావె వేంకటరమణా. 89

క. కరుణాకర నీనామము
నిరతము స్మరియింపుమంటి నిర్మలమతితో
వరదాభయకరములచే
వెరపుంచక బ్రోవనయ్య వేంకటరమణా. 90

క. చేసితిని పాపపుంజము
జేసితి నీనామపఠన స్థిరముగ నెపుడున్
ద్రోసితి నఘములనన్నిటి
వేసితి మీమీఁద భరము వేంకటరమణా. 91

క. ఆపద్బాంధవ దాసుని
లోపము లెంచకను గావు లోకులు మెచ్చన్
నీపదపద్మము లెప్పుడు
వేపాలుపుగ నమ్మినాఁడ వేంకటరమణా. 92

క. అంటను మది నీనామము
కంటికి ఱెప్పవలెఁ గాచు కరుణానిధినీ

కంటెను దైవము లేదని
వింటినినీమహిమ లెల్ల వేంకటరమణా. 93

క. మంటికిమింటికినంటిన
వంటరి దైవంబవీవు వైకుంఠహరీ
కంటికిగనుపించియునీ
వెంటనెనన్నేలుకరుణ వేంకటరమణా. 94

క. ఇలవేల్పవనుచునిన్నే
కలకాలంబెల్లపూజగావించుచుమా
తలిదండ్రితాతలెల్లరు
వెలయఁగనీపథముఁగనిరి వేంకటరమణా. 5

క. కులమూత్రమిళితకాయము
కలవంటిదిదీనికలిమి కానరుమూఢుల్

పలుమాఱునిన్నుఁదలఁచెడి
విలసద్భక్తులకుఁదెలియు వేంకటరమణా. 96

క. నవరంధ్రంబులఘుటమిది
భవములకునుపట్టుటెంకిబాధలుదొలఁగన్

రవిచంద్రనయననిరతము
వివరించితినీదుమహిమ వేంకటరమణా. 97

క. గంగాయమునావాణీ
సంగమమునఁగూడిన సకలపాతకములకొ
పొంగుచునుండెడ నెప్పుడు
వెంగళనాయకుఁడవీవె వేంకటరమణా. 98

క. శ్రితగణాగతవత్సలుఁడను
బిరుదేమా మొనొంతలంపు బిడ్డలయందున్
గరుణాకటాక్షవీక్షణ
విరివిగన న్నేలుకరుణ వేంకటరమణా. 99

క. కమలజభవహృన్మందిర
కమలోదర పాపగహనఖండననిపుణా
శ్రమదీర్చుహరివిభీవని
విమలంబుగ వేఁడినాను వేంకటరమణా. 100

క. శ్రీతాడిమళ్లకులజుఁడ
సీతాఘుఁడ వేంకటాఖ్యవిరచితశతకం

శాతాగార్త్యముగాగను
పీతాంబరధారి కావు వేంకటరమణా. 101

క. జోజో లక్ష్మీనాయక
జోజో పూర్ణేందువదన జోకమలాక్షా
జోజో దాసజనావన
వేజేయుదు వందనములు వేంకటరమణా. 102

క. మంగళము మంగనాయక
మంగళమౌ నీకునెపుడు మాధవకృష్ణా
మంగళము శేషతల్పక
మంగళిసన్ ... ప్రకరుణ వేంకటరమణా. 103

క. నిత్యమునీశతకంబును
సత్యముగా మనసునమ్మి చదివిన వారిన్
ప్రత్యహము ప్రోవు శ్రీహరి
నృత్యాయుర్ధనములొసగి వేంకటరమణా. 104

శ్రీకృష్ణార్పణమస్తు.

సంపూర్ణము.

శ్రీ వేంకటరమణ సహాయం.

సింధుకమాచిరాగం—అటతాళం.

వేంకటాచలరమణా దయాళో
ఏచింతా లేకను నీచెంతా జేరితి నా,
చింతాలెసబాపు నీ చిత్తామిక. వేం. 1
నీచిన్ని పదములు జూచిసేవించగ
గాచియున్నాడను నో చక్రధర. వేం. 2
చూచిజూడనియట్లు గాచిరక్షించవు
సైదానన్నెవ్వరు బ్రోచేవారలు. వేం.
ఖేచరభయద నిశాచరదళనా
రాచాపాలితసచరాచర శ్రీ. వేం. 4
నీచుడ ద్రోహిని నిర్వివేకుడ నన్ను
గాచిబ్రోవగనిన్ను యాచించెదను. వేం. 5
చూచి నాగేశ్వర దాసజనులనెల్ల
గాచిన బ్రోచిన నీచిత్తమిక. వేం. 6

ప్రాచీనైకాంత సేవ.

శ్రీరమారమణీమనోహర శీతభానుకళాసురా
పారిజాసవవాద్యరానన వంశమర్దన కారణా
వారిజాక్షినిజూడరా శుకవాణిరా పూబోణిరా
విరసమాడగతగదు తిరుమల వేంకటాచలవల్లభా. 1

కంటగించగ పుట్టినింటిలోవంటినుంచుటన్యాయమా
బంటుపంతముమానరా మరి ప్రాణముల్ నుదిలిల్పరా
కొంకెతనములు సేయనేటికి కోమ్మరా నినునమ్మెరా
వెంటనే దయజూడు తిరుమల వేంకటాచలవల్లభా. 2

ఎలమిచంద్రుడుగాయగా మరుడేయుగా యళి
మ్రోయగా
చెలగికోపలరొదలుసేయుగ చలికి చిత్తము చెదరగా
కలికిచల్లనిగాలివిసరగ కాముతాపముదేలగా
వెలదిమోహ్వమురారతిరుమలవేంకటాచలవల్లభా

కప్పురపుసాబంకారకస్తూరిగంధములు నీకంపెరా
ఒప్పుగా వైకోర యిట్టుపై నోరచూపులు మానరా
తెప్పలేనుక చెలియవిరహము చిత్తగించుర దానినీ
విప్పుడేవయుజూండు తిరుమలు. వే. 4

పుష్పశయ్యనునిండు వదనతో బొందిచెలగియుండరా
చతురశీతిగతులరతులను నింపుకోనుచునుండరా
కుందరదనకు మాచిమాంశికి కోంకకే నావేర్చరా
వేషితిని యిటురార తిరుమల వే. 5

ఇంకను వెలువడిన గ్రంథములు.

జానకీశ్వర శతకము. .. .. 0— 1— 0

సాంఖ్య క్రియలకు సంబంధి మహాయోగకిరణములగు

భజనకీర్తనలు (తత్త్వకీర్తనలు) . .. 0— 8 — 0

కావలయువారు:—

తాడిమళ్ల వెంకయ్యగారు,

నిడదవోలు, కృష్ణాజిల్లా.

అని వ్రాయవలెను.

13591